పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# దేవుడు ప్రతి వస్తువును సృష్టించినప్పుడు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు: Bob Davies; Tammy S.

అనువాదము చేసినవారు: పూసల రాజు

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2012 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

మనలను ఎవరు చేసారు? బైబిలు గ్రంథము, దేవుని యొక్క వాక్యము, మానవజాతి ఎలా ప్రారంభము అయినది చెపుతుంది.

పూర్వము, దేవుడు అన్నింటికన్న ముందు మానవుని చేసి ఆదాము అని అతనికి పేరు పెట్టెను.



దేవుడు భూమి నుంచి మట్టిని తీసి ఆదామును చేసెను. దేవుడు ఆదాము లోనికి జీవాత్మను ఊదినప్పుడు, అతడు జీవించెను. అతనిని అతడు ఏదోను అని పిలవబడె అందమైన వనమున కనుగొనెను.



దేవుడు ఆదామును చేయక ముందు, అతడు అందమైన ప్రపంచాన్ని చేసి అద్భుతమైన వస్తువుతో నింపెను.



ఒక దాని తరువాత ఒకటి కొండప్రాతాలను మరియు విశాలమైన ప్రదేశమును, సువాసన గలిగిన పూలును, మరియు పొడవైన చెట్లును, ఆక±శ ప్రక±శవంతమైన రెక్కలు గల పక్షులను, మరియు సందడి గల తేనెటీగలను,



నిజానికి దేవుడు ప్రతీదానిని చేసెను గనుక ప్రతీది ఉండెను.



ఆదియందు ప్రారంభానికిముందు,
దేవుడు దేనినీ సృష్టించకమునుపు,
దేవుడు తప్పమరేమియు అక్కడ
లేకుండెను. ప్రజలు కాని
స్థలములుకాని వస్తువులు
కాని మరేమియు
లేకుండెను వెలుగైనను
చీకటిఅయినను
లేకుండెను.



ఎత్తు పల్లములు
లేకుండెను. నిన్న రేపు
అను దినములు లేకుండెను
ఆదిఅంతము లేని
దేవుడు ఒక్కడొక్కడే
అక్కడఉండెను.
అపప్పుడు దేవుడు
యోచించెను.



ఆదియందు దేవుడు

భూమ్యాకాశములను

సృజించెను.

మరియు భూమి
నిరాకారముగాను
శూన్యముగాను
ఉండెను.



చీకటి అగాదజలములపైన
కమ్మియుండెను. అప్పుడు
దేవుడు పలికెను.
“అక్కడ వెలుగ్ను
కలుగ్నును
గాక”.



మరియు అక్కడ వెలుగు కలిగెను. దేవుడు వెలుగును
పగలనియు చీకటికి రాత్రి అనియు పేరుపెట్టెను
అస్తమయమును ఉదయమును కలుగుగ± ఒక దినమాయెను.



రెండవ దినమున, దేవుడు సముద్ర జలములను మహా సముద్రజలములను మరియు నదులను పరలోకముక్రింద క్రమపరిచెను. మూడవ దినమున, దేవుడు పలికెను, ఆరిన నేల కనబడును ∩±క అని ఆలాగున జరిగెను.



దేవుడు గ్నడ్డిని మరియు పూలను పొదలను మరియు

చెట్లను కలుగ్నును గాక అని

ఆజ్ఞాపించెను.



మరియు అవి కలిగెను. మరియు అస్తమయమును ఉదయమును కలుగ్నగా మూడవ దినమాయెను.



అప్పుడు దేవుడు సూర్యుణ్ణి, మరియు చంద్రుడుని చేసెను, మరియు ఎవరూ లెక్కించలేనన్ని చాలా నక్షత్రములును చేసెను.



అస్తమయమును ఉదయమున
కలుగ్నగా నాలుగ్నవ దినమాయెను.



అటుతరువాత దేవుని యొక్క
జాబితాలో సముద్ర పాణులు
మరియు చేపలు మరియు పక్షులు
ఉన్నాయి. ఐదవ దినమున ఆయన
కొమ్ములు గ్నల సోౌ్ర చేపలను
మరియు చిన్న చిన్న రంగ్నుల
చేపలను, పొడవైన కాళ్ళు
కలిగిన పక్షిని మరియు కొద్దిగా
చురుకుదనముతొ ఉండు
పక్షులను చేసెను.



భూమిమీద ఉన్న నీరును నింపుటకు ప్రతీరకమైన చేపను ఆయన చేసెను మరియు ప్రతీ రకమైన పక్షిని ఆయన చేసెను. ఇవన్ని భూమిమీద మరియు సముద్రము మీద ఆకాశము క్రింద సంతోషించుటకు ఆయన చేసెను. మరియు అస్తమయమున ఉదయమున కలుగ్నగా ఐదవ దినమాయెను.



అటుతరువాత దేవుడు మళ్ళీ పలికెను. ఆయన చెప్పెను భూమి మీద బ్రతుకు జంతువులు పుట్టును గాక అని. అన్ని రకాలైన జంతువులు మరియు క్రిములు మరియు ప్రాకు జంతువులు కలుగును గాక అని ఆజ్ఞాపించెను.



అక్కడ భూమిని వణికించగ్నల ఏనుగ్నులు మరియు తీరిక లేకుండా ఉండే ఉభయచరములను, కొంటె కోతులను మరియు వికృతమైన మొసళ్ళను, ఒల్లు జలజరించె పురుగ్నులును మరియు మొండి చింపాజీలును, జిరాఫీల గ్నుంపులను మరియు ఉల్లాంసంగా మూలుగే పిల్లులను అన్ని రకాల జంతువులను ఆరోజున దేవుడు చేసెను.



మరియు అస్తమయమున ఉదయమున

కలుగ్నగా ఆరవ దినమాయెను.



దేవుడు ఆరవ దినమున మరికొన్ని వాటిని చేసెను. అవి చాలా ప్రత్యేకమైనవి. ఇప్పుడు సమస్తము మనిషి కొరకు సిద్ధమాయెను. పొలములో ఇప్పుడు అహారము ఉన్నది. జంతువులు అతనికి సేవచేయుటకు కలవు.



మరియు దేవుడు పలికెను మన స్వరూపమందు
మనుష్యుని చేసి ఈ లోకమునకు
నాయకునిగా చేసెదము అనుకొని
దేవుడు మనిషిని ఆయన
స్వరూపమందు
సృష్టించెను.



దేవుడు ఆదాముతో
చెప్పెను. ఈ తోటలో
నీకు ఇష్టమైనదానిని
తిన వచ్చును. కాని
మంచి చెడులు తెలివినిచ్చు
చెట్టు యొక్క ఫలమును
తినవద్దు అనెను.



నీవు ఆ చెట్టు
యొక్క ఫలము తినిన
యెడల కచ్చితముగా
మరణించెదవు.



మరియు ప్రభువైన దేవుడు చెప్పెను. ఆ నరుడు
ఒంటరిగా ఉండుట మంచిది కాదు అని.
అతనికి నేను ఒక సాటియైన సహాయకుని
చేసెదను. దేవుడు అన్ని జంతువులను
పక్షులను ఆదాము యెద్దకు
రప్పించెను.



వాటికి ఆదాము పేర్లను పెట్టెను. ఈ
అప్పగింపబడిన పనిని భహుషా
చాలా తెలివిగా చేసెను. అయినను
ఆదామునకు సాటియైన
సహాయము లేకపోయెను.





గాడనిద్రలో ఉన్న ఆదాము ప్రక్కటిఎముకలో ఒక దానిని తీసి. దేవుడు ఒక స్త్రీని ఆదాము ఎముకనుంచి చేసెను. దేవుడు చేసిన ఆ స్త్రీ ఆదాము కొరకు కచ్చితముగా సరైన భాగ్నస్వామి.

దేవుడు ఆరు దినములో ప్రతీదానిని చేసెను.

తరువా దేవుడు ఏడవ దినమున ఆశీర్వాదించి

మరియు విశ్రాంతి దినముగా చేసెను.



ఏదోను తోటలో, ఆదాము మరియు అతని భార్య అవ్వ దేవునికి లోబడుటలో పరిపూర్ణమైన సంతోషమును కలిగియున్నారు. దేవుడు వారికి ప్రభువుగాను, అన్ని ఇచ్చేవాడుగాను. స్నేహితుడుగాను ఉండెను.



దేవుడు ప్రతీ వస్తువుని సృష్టించినప్పుడు

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు గ్రధము,

దీనిలో కనబడుతుంది

ఆదికాండము: 1-2

“మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది.”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు.

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు మరలా
సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను
క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదెదను, ఒక రోజున
నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ బిడ్డగా జీవించుటకును
మరియు నీకు లోబడుటకును నాకు సహాయము చేయుము.
ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు
నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16